జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 18 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 6



## ఆధునిక కాలానికి అనుగుణంగా విద్యార్థులు ఉండాలి.. ఎమ్మెల్యే రాగమయి.

- పాఠశాలలకు కంప్యూటర్లు10 వితరణ.



**సత్తుపల్లి అక్టోబర్17(ప్రజా జ్యోతి ):** ఆధునిక కాలానికి విద్యార్థులు అనుగుణంగా ఉండాలని, కాలంతో పాటు సమానంగా విద్యను అభ్యసించాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలికల,బాలుర ఉన్నత పాఠశాలలకు ఒక్కొక్క పాఠశాలకు

మిగతా 2 లో...

- పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా ఇన్ ఫ్రా పెంచుకోవాలి
- సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు
- ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- డయల్ 1912 ప్రతిష్టాత్మకమైనది పరీక్షించేందుకు నేనే స్వయంగా ఫోన్ చేస్తా
- విద్యుత్ సిబ్బందికి ప్రత్యేక యూనిఫామ్
- ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ పని తీరుపై సమీక్షించిన డిప్యూటీ సీఎం




### తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అమలులో
# విద్యుత్ శాఖ కీలక పాత్ర

### డిప్యూటీ సీఎం, ఆర్థిక,ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం ప్రతిని,ధి ప్రజాజ్యోతి :** స్థానిక తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.డిప్యూటీ సీఎం, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అందిన ప్రతి సలహా నోట్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కోరిన విధంగా భవిష్యత్తు అవసరాల దృష్ట్యా సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్టడీ చేసి ప్రతిపాదనలు తయారు చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు.ఖమ్మం జిల్లాలో పెరుగుతున్న పారిశ్రామిక అవసరాల దృష్ట్యా రెండు 400 కేవి సబ్ స్టేషన్ లను మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో 5 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని, ప్రతి యంగ్ ఇండియా స్కూల్ ఒక గ్రామం తలపిస్తుందని, కొత్త పారిశ్రామిక పార్కులను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని, వీటిని దృష్టిలో ఉంచుకొని

మిగతా 2 లో...

- నాణ్యతతో వసతి గృహ నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా లక్ష్యం
- నగరంలో త్రాగునీటి పనులకు 220 కోట్లు మంజూరు
- ప్రజల అంగీకారం తోనే రోడ్డు వెడల్పు పనులు
- ముస్తఫానగర్ బీసీ బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

# నగర ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఖమ్మం నగరంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు,శుక్రవారం స్థానిక ముస్తఫా నగర్ లో 3 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బీసీ బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ముస్తాఫా నగర్ లో బీసి వసతి గృహం కోసం నూతన భవన నిర్మాణానికి మూడు కోట్లు మంజూరు చేశామని అన్నారు. ఖమ్మం నగరంలో పాతబడి కూలిపోయే స్థితిలో ఉన్న 3 సంక్షేమ హాస్టల్స్ నిర్మాణానికి ప్రభుత్వం మొత్తం 9 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. ఈ హాస్టల్స్ నిర్మాణ పనులు పూర్తి నాణ్యతతో చేపట్టాలని, భవిష్యత్తులో పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.ప్రజల అంగీకారం ఉంటే బోనకల్ రోడ్డు వెడల్పు చేస్తామని అన్నారు. రోడ్డు వెడల్పు జరిగితేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ప్రజలు ప్లాస్టిక్, చెత్తను రోడ్లు, మురికి కాల్వలలో వేయవద్దని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోకపోతే రోగాల బారిన పడి డబ్బులు అనవసరంగా ఆసుపత్రిలో ఖర్చు అవుతాయని అన్నారు.ఖమ్మం నగరంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని త్వరలో త్రాగు నీటి సౌకర్యం కల్పన కోసం మరో 220 కోట్లు మంజూరు చేస్తామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఎక్కడ ఖమ్మంలో మంచినీటి సమస్య ఉండటానికి వీలు లేదని, ప్రతి ఒక్కరికి శుద్ధమైన త్రాగు నీరు అందాలని అన్నారు.మనం కష్టపడి సంపాదించిన డబ్బులు పిల్లల భవిష్యత్తు కోసం ఖర్చు పెట్టాలని, అనవసరంగా

మిగతా 2 లో...

## ఆధునిక కాలానికి అనుగుణంగా విద్యార్థులు ఉండాలి ఎమ్మెల్యే రాగమయి.

(మొదటి పేజీ తరువాయి...)

5 కంప్యూటర్ల చొప్పున మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నుండి పాఠశాలలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కంప్యూటర్ నాలెడ్జ్ నేర్చుకోవాలని, ప్రతిదీ ప్రాక్టికల్ గా ప్రాక్టీస్ చేయాలని, విద్యార్థుల నాలెడ్జి పెంచేందుకు ఈ కంప్యూటర్లను అందిస్తున్నామని అన్నారు. ఈ విధంగా మున్సిపాలిటీ తరపున కంప్యూటర్లు అందజేయటం అభినందనీయమని, కమిషనర్, మున్సిపల్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## నగర ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

ఆసుపత్రుల పాలు చేయవద్దని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు, స్వామి నారాయణ స్కూల్ కూడా త్వరలో రాబోతున్నాయని అన్నారు.పేద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముఖ్యమంత్రి గురుకులాల్లో డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు.నగరంలో రోడ్డు వెడల్పు పనులకు ప్రజలు సహకరించాలని, పావలా నష్టపోతే ప్రజలకు రూపాయి వరకు పరిహారం అందిస్తూ ఆదుకుంటున్నామని మంత్రి తెలిపారు. రైల్వే స్టేషన్ రోడ్డు వెడల్పు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. కార్పొరేటర్లు తమ డివిజన్ పరిధిలో వెడల్పు చేయాల్సిన రోడ్ల వివరాలు అందించాలని అన్నారు.భగవంతుని దయ, ప్రజల ఆశీర్వాదంతో ఖమ్మం జిల్లా పరిధిలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో తనకు భాగస్వామ్యం వహించే అవకాశం లభించిందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఖమ్మం నగరం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, స్థానిక కార్పొరేటర్ రోజ్ లీన, కార్పొరేటర్లు, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి,ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఇఇలు రంజిత్, కృష్ణలాల్, మునిసిపల్ కార్పొరేషన్ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి వైద్య చికిత్స కోసం ఎల్ఓసి అందించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనికి చెందిన ఇంటర్ విద్యార్థిని పి.శ్లోక ఐదేళ్లుగా ఎముకలకు వచ్చిన ట్యూమర్ కారణంగా ఇబ్బంది పడుతోంది. ఇప్పటికే ఎడమ చేయి తొలగించగా, వెన్నెముక సర్జరీ కూడా జరిగింది. ప్రస్తుతం ఊపిరితిత్తుల్లో కూడా ట్యూమర్ ఏర్పడింది. తండ్రి కూడా లేకపోవడంతో, చికిత్స కోసం ఆర్థిక సాయం చేయాలంటూ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను శ్లోక కుటుంబ సభ్యులు ఆశ్రయించారు. దీంతో ప్రభుత్వం ద్వారా రూ.1 ఒక లక్ష రూపాయలకు మంత్రి తుమ్మల ఎల్ఓసి ఇప్పించారు. కృత్రిమ చెయ్యి ఏర్పాటుతో పాటు పై చదువుల విషయంలో సాయం చేస్తానని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు.ప్రస్తుతం శ్లోక ఖమ్మంలోని సాహితి ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతోంది.

## బీసీ లను మోసం చేస్తే సహించం:సీపీఎం



**వేంసూరు, అక్టోబర్ 17 ( ప్రజాజ్యోతి) న్యూస్:** బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే దానికి కేంద్రంలోని మోదీ సర్కారు అడ్డు పడుతుందని సీపీఎం నేతలు మండిపడ్డారు.సీపీఎం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శుక్రవారం మండల పరిధిలోని శంభునిగూడెం గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. బీసీ లను మోసం చేస్తే సహించమని నేతలు మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి...)

విద్యుత్ పంపిణీ, రవాణా వ్యవస్థ బలోపేతం చేయాలని అన్నారు.విద్యుత్ స్తంభాలు, వైర్లు లూజుగా ఉండటం వల్ల ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదని, పొలం బాట కార్యక్రమం కింద ప్రతివారం క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ నివారణ చర్యలు కట్టుదిట్టంగా చేపట్టాలని డిప్యూటీ సీఎం విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.వరదల, వర్షాల సమయంలో నీటిలోనే వెళ్లి మన విద్యుత్ సిబ్బంది పనిచేసి రికార్డు సమయంలో విద్యుత్ పునరుద్ధరణ చేస్తున్నారని అన్నారు.ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న సిబ్బంది కృషి ఫలితాన్ని కొద్దిమంది తమ స్వార్థం కోసం చెడగొట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అధికారులు, సిబ్బంది సంయుక్తంగా పని చేస్తూ విద్యుత్ శాఖకు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు.గతంలో సంవత్సరాలుగా పదోన్నతులు, బదిలీలు జరగలేదని, మన ప్రజా ప్రభుత్వంలో పదోన్నతులు,బదిలీలు పారదర్శకంగా జరిగాయని, ఇటీవల డైరెక్టర్ల నియామకం కూడా చేశామని అన్నారు.తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.లైన్ మెన్ నుంచి సీఎండి వరకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తే మంచి ఫలితాలు మన విద్యుత్ శాఖ సాధిస్తుందని అన్నారు. ఎన్.పి.డి.సి.ఎల్. సిబ్బందికి యూనిఫామ్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.విద్యుత్ అంబులెన్స్ లను ట్రాన్స్ ఫార్మర్ తో సహా అవసరమైన సామాగ్రి, టెక్నిషియన్స్ తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. 1912 నెంబర్ ను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారం కావాలని అన్నారు. డయల్ 1912 కు తానే స్వయంగా ఫోన్ చేసి పరీక్షిస్తానని డిప్యూటీ సీఎం అన్నారు.గృహ వినియోగదారులకు సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు రావద్దని, వ్యవసాయ విద్యుత్ నూతన కనెక్షన్ దరఖాస్తులను త్వరగా మంజూరు చేయాలని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని నీటి పారుదల మేజర్ కాల్వలు, భూముల వద్ద సోలార్ విద్యుత్ ప్యానల్స్, మీడియం ప్రాజెక్టుల వద్ద ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. దేవాదాయ భూములలో కూడా సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచడం వల్ల తక్కువ ధరకు సరఫరా చేయవచ్చని తెలిపారు.పైలెట్ ప్రాజెక్టు క్రింద మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాలోని కొన్ని గ్రామాలలో పూర్తి స్థాయి సోలార్ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యవసాయానికి కూడా ఆసక్తి గల వారికి సోలార్ విద్యుత్ పంపు సెట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు.గృహజ్యోతి లబ్దిదారులకు జీరో బిల్లు అందిస్తూ ప్రభుత్వం నెలకు ఆ కుటుంబానికి ఎంత బిల్లు ప్రభుత్వం చెల్లిస్తుందో తెలియజేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు.ఎన్.పి.డి.సి.ఎల్. సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ గత సమ్మర్ లో మనకు ఎక్కడా ఇబ్బంది రాలేదని, రాబోయే వేసవి కాలం కోసం ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా సబ్ స్టేషన్ దెబ్బతింటే సత్వరమే ఇతర సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరిగేలా వ్యవస్థ 90 శాతం పైగా ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.ఎమర్జెన్సీ వాహనాలను అన్ని పరికరాలతో అందుబాటులో పెట్టుకున్నామని, వీటికి జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతివారం పొలంబాట నిర్వహించి లూజు వైర్ల సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు.విద్యుత్ ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. గృహజ్యోతి పథకం క్రింద రెండు ఉమ్మడి జిల్లాలలో దాదాపు 10 లక్షలకు పైగా కుటుంబాలకు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 వేల కోట్ల రూపాయలను డిస్కంలకు ప్రభుత్వం గృహ జ్యోతి క్రింద విడుదల చేస్తున్నదని అన్నారు. 54 కోట్లు ఖర్చు పెట్టి ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.విద్యుత్ సిబ్బందికి కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించామని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ ఎదగాలనే విజన్ తో మనం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నామని, దీనిలో విద్యుత్ సంబంధిత ఇన్ ఫ్రా పెంచడం చాలా కీలకమని అన్నారు.ఖమ్మం జిల్లాలో నూతనంగా ఒక చోట 400 కేవి సబ్ స్టేషన్, రఘునాథ పాలెం యంగ్ ఇండియా సమీకృత గురుకులాల సమీపంలో మెడికల్ కాలేజీ, స్టేడియం రాబోతున్నాయని, అక్కడ 33/11 కేవి ఇండోర్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని కలెక్టర్ కోరారు.ప్రతి యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా అవసరం ఉన్న చోట్ల సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. రోజు రోజుకి విస్తృతంగా పెరుగుతున్న ఖమ్మం నగరంలో మయూరి సెంటర్,బస్టాండ్ ఏరియాలో డిమాండ్ పెరగడం వల్ల విద్యుత్ అంతరాయం వస్తున్నాయని,అక్కడ బస్టాండ్, ఎన్.ఎస్.పి. భూమి ఉందని, అక్కడ ఇండోర్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కోరారు. ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ పవర్ కేబుల్స్ వేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పవర్ ఇన్ ఫ్రా సంబంధించి భూ కేటాయింపులు సత్వరమే జరిగేలా ప్రాధాన్యతతో పని చేస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో విద్యుత్ శాఖ డైరెక్టర్ లు వి. మోహన్ రావు,వి.తిరుపతి రెడ్డి, టి. మధుసూదన్,సి. ప్రభాకర్,సిఈలు టి. సదర్ లాల్, కె. తిరుమల్ రావు, రాజు చౌహాన్, ఆర్ చరందాస్, ఉమ్మడి జిల్లా ఎస్.ఈ. లు, డి.ఈ. లు,ఏ.డీ. ఇ . లు, అ ధికారులు, త దిత రులు పాల్గొన్నారు.

## దీపావళి కాంతులలో విరాజిల్లిన త్రివేణి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** స్థానిక దీపావళి పండుగను పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా త్రివేణి ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు దీపాలు తయారు చేయడం లో పోటీలను నిర్వహించారు. అనేకమంది తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల వస్తువులతో రంగురంగుల దీపాలను తయారుచేసి వాటిని వెలిగించి వెలుగులను పంచారు. దీపావళి పండుగ సందర్భంగా పాఠశాల ప్రాంగణమంతా దీపాల వెలుగుతో నిండిపోయింది. విద్యార్థిని విద్యార్థులు దీపావళి పండుగ సందర్భంగా టపాకాయలు కాల్చి ఆనందించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ దీపావళి పండుగ మానవజాతి అజ్ఞానం లోంచి జ్ఞానం వైపు పయనించడానికి చిహ్నమని చెడుపై మంచి యొక్క విజయానికి గుర్తు అని అభివర్ణించారు.పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ దీపం అంటే చీకటిని పార్వతి వెలుగుని నింపే ఒక సాధనమని దీపాల వెలుగులో విద్యార్థులు తమ తమ జీవితాలను చక్కదిద్దుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మధుబాబు చేయూతగా గంగారం గ్రామానికి వెలుగులు



**సత్తుపల్లి అక్టోబర్17(ప్రజాజ్యోతి):** గంగారం గ్రామంలోని ప్రజలు అనేక బజారులలో వీధిలైట్లు లేక, కరెంటు మిడ్ పోల్స్ వేయక, నూతనంగా ఏర్పడిన బజారులకు విద్యుత్ స్తంభాలు లేక, చీకట్లో అవస్థలు పడుతూ, కరెంట్ పెట్టించుకోవాలంటే ఎంతో దూరం నుండి కరెంటు సప్లై తీసుకోవాల్సిన నేపథ్యంలో గ్రామస్తులందరూ అభివృద్ధి ప్రదాత అయిన మాజీ వైస్ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన )వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు)దృష్టికి తీసుకెళ్లారు. దీనితో గ్రామ సమస్యను తీరుస్తానంటూ హామీ ఇచ్చి, యూత్ సభ్యులను పంపించి ఎక్కడ, ఎక్కడ విద్యుత్ స్తంభాలు,వైర్లు,లైట్లు అవసరమో సమాచారాన్ని తెప్పించుకున్నారు. గురువారం గ్రామంలోని అనేక బజారుల్లో సుమారు 100 విద్యుత్ స్తంభాలను నిర్మించి,వాటికి వైర్లు,లైట్లు అందజేసి గ్రామస్తులకు అండగా విద్యుత్తు వెలుగులను గ్రామ ప్రజలలో నింపినారు. ఎన్నో సంవత్సరాల నుంచి విద్యుత్ స్తంభాలు లేక, ఇబ్బందులు పడటంతో ఆయన చేసిన సేవలకు గంగారం గ్రామ ప్రజలందరూ అభినందనలు తెలియజేశారు. ఇలాంటి వ్యక్తి ఊరికి ఒక్క శ్రీమంతుడు ఉన్నా అభివృద్ధిలో ముందుంటుందని,ఆయన సేవలను గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

# ఖమ్మం, సాయిరాం హాస్పిటల్‌కు "బెస్ట్ ఎమర్జింగ్ మల్టీస్పెషల్టీ హాస్పిటల్ అఫ్ ది ఇయర్ అవార్డు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఖమ్మం నగరంలోని రేవతి సెంటర్ నందు గల ప్రముఖ మల్టీస్పెషలిటీ హాస్పిటల్ సాయిరాం హాస్పిటల్" కు మరోసారి తన అత్యుత్తమ వైద్య సేవల నాణ్యమైన క్లిష్టతరమైన వైద్యం అందిస్తున్నందుకు గాను ప్రముఖ మీడియా సంస్థ హైబిజ్.టీవీ హైద్రాబాద్ వారు నిర్వహించిన 5వ ఎడిషన్ హెల్త్‌కేర్ అవార్డ్స్ – 2025 కార్యక్రమంలో, సాయిరాం హాస్పిటల్‌ను బెస్ట్ ఎమర్జింగ్ మల్టీస్పెషల్టీ హాస్పిటల్ అఫ్ ది ఇయర్ అవార్డుతో సత్కరించారు.ఈ అవార్డును తెలంగాణ మాజీ మంత్రి టి. హరీశ్ రావు చేతుల మీదుగా సాయిరాం హాస్పిటల్ చైర్‌పర్సన్ డయాబెట్ స్పెషాలిటీ డా. స్వాతి జంగాల,మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ గోల్డ్ మెడలిస్ట్ డా. సునీల్ కుమార్ జంగాల స్వీకరించారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 16, 2025 న హైద్రాబాద్‌లోని హెచ్ ఐ సి సి నవోటెల్ హోటల్లో గురువారం సాయంత్రం 7 గంటలకు ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా డా.స్వాతి జంగాల, డా. సునీల్ కుమార్ జంగాల మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఖమ్మం పరిసర జిల్లాల ప్రజలకు కార్పొరేట్ వైద్యం ఖమ్మం లో అందించదేమే కాకుండా,ఏమి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గాను ఈ అవార్డు మా సాయిరాం హాస్పిటల్‌కి ఒక గొప్ప గుర్తింపు.ఇది మా వైద్య బృందం కృషి,నిబద్ధత మరియు ప్రజల విశ్వాసానికి ప్రతిఫలం. రాబోయే రోజుల్లో కూడా ఆధునిక వైద్య సాంకేతికతతో మరింత మెరుగైన సేవలను అందించే దిశగా మేము ముందుకు సాగుతాము అని తెలిపారు.సాయిరాం హాస్పిటల్ ఖమ్మం ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలు, నిపుణుల వైద్య సేవలు మరియు రోగి కేంద్రీకృత సంరక్షణను ఒకే చోట అందిస్తూ, సమగ్ర ఆరోగ్య పరిరక్షణలో విశిష్ట గుర్తింపును పొందింది అన్నారు.

# బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్న బిజెపి మొండి వైఖరిని ఖండించండి.

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సన్మంతరావు.



**పాలేరు ఆర్సీ, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:** బిసి లకు 42% రిజర్వేషన్ బిల్లును అడ్డుకుంటున్న బిజెపి వైఖరిని ఖండించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను(బిజెపి )దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకై అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కు బిల్లును పంపితే కేంద్రంలో ఉన్న బిజెపి కావాలనే బిల్లును పాస్ చేరకుండా ఆపిందని విమర్శించారు. ఇది ముమ్మాటికి బిజెపి కుట్ర అని దీనిని అందరూ తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. బీసీలకు జరుగుతున్న అన్యాయం పై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే అసెంబ్లీలో ఆమోదించిన బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేయాలని, రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి,యడవల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్, గన్యా నాయక్, చీర్ల రాధాకృష్ణ, గోపె వెంకన్న, ఎస్ .కే బాబు, వివిధ గ్రామాలకు చెందిన సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జంట హత్య కేసులో నిందుతుడికి జీవితఖైదు, 25 వేలు జరిమానా

**సత్తుపల్లి, అక్టోబర్17 (ప్రజాజ్యోతి):** తల్లి కొడుకుల గొంతు కోసి అమానుషంగా హత్య చేసిన ఘటనలో నిందితుడికి జీవితఖైదు, 25 వేల రూపాయలు జరిమానా విదిస్తూ.. సత్తుపల్లి ఆరోవ అదనపు జిల్లా న్యాయమూర్తి గౌరవ మారగని శ్రీనివాసరావు తీర్పు వెల్లడించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సత్తుపల్లి పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. సాక్ష్యాధారాలు, ఇరుపక్షాల వాదనలు పరిశీలించిన న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు. వివరాలు ఇలా సత్తుపల్లి మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఆటో నడుపుతూ...అక్రమ సంపాదనకు అలవాటు పడిన దర్శనపు సునీల్ అలియాస్ మహేష్ (23సం)2023 జులై 31వ తేదీన సత్తుపల్లి మండలం, నారాయణపురం గ్రామానికి చెందిన రాయల తులశమ్మ పెన్షన్ డబ్బులు కోసం సత్తుపల్లి బ్యాంక్ కు వెళ్ళి తిరిగి నారాయణపురం ఇంటికి వెళ్లేందుకు ఆటో ఆపి రూ.100 కి నారాయణపురం వెళ్లేందుకు కిరాయి మాట్లాడుకుంది. పాత సెంటర్ లోని లక్ష్మీనారాయణ జనరల్ స్టోర్ వద్ద ఆటో ఆపి కిరాణా సరుకులు, బియ్యం మూట తీసుకుని ఆటోలో బయలుదేరింది. కిరాణా షాప్ లో డబ్బులు ఇచ్చేందుకు తులశమ్మ పర్సులో నుంచి డబ్బులు తీస్తుండగా రూ.500 నోట్ల కట్టను డ్రైవర్ సునీల్ గమనించాడు. ఆ నగదు రాత్రికి దొంగతనం చేయాలని పన్నాగం పన్ని, తులిశమ్మను ఆటోలో గ్రామంలోకి తీసుకువెళ్తే దొంగతనం చేశాక తనను గుర్తుపట్టే అవకాశం ఉందని భావించి, కాకర్లపల్లి క్రాస్ రోడ్ వద్ద ఆటో ఆపి తనకు కిరాయి గిట్టుబాటు కాదని, వేరే ఆటో చూసుకొని వెళ్ళమని నమ్మ బలికాడు. ఆమె అదే విధంగా మరో ఆటోలో ఇంటికి చేరింది. సునీల్ ప్లాన్ మేరకు అర్ధరాత్రి దొంగతనానికి బయలుదేరాడు. ఎవరైనా అడ్డువస్తే చంపేయాలని నిర్ణయించుకుని గడ్డి కోసే కొడవలి వెంట తీసుకువెళ్ళాడు. తులిశమ్మ ఇంటి తలుపులు గడివేయకుండా మూసి ఉండడంతో తేలిగ్గా ఇంటిలోకి ప్రవేశించాడు. ముందు గదిలో మంచం పై తులసమ్మ నిద్రిస్తుండగా, వెనక గదిలో మతిస్థిమితం లేని ఆమె కొడుకు రాయల సత్యనారాయణ మరో మంచంపై నిద్రిస్తున్నరిని గమనించి గొంతు కోసి అమానుషంగా హత్య చేశాడు. ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్కె అబుల్ భాష, అప్పటి విచారణ అధికారులు ఇన్స్పెక్టర్ జె.మోహన్ బాబు, టి.శ్రీహరి, సిడిఓ వి నరేష్ కోర్టులిజన్ ఎస్సె కె.శ్రీకాంత్, డి.నాగేశ్వర్ రావు హెచ్‌సి కె శ్రీనివాస్ హెచ్‌సి వీరిని సీపీ సునీల్ దత్ వారిని అభినందించారు.

# బీసీలకు 42% శాతం రిజర్వేషన్ ఇవ్వాలి సిపిఎం డిమాండ్

**సత్తుపల్లి అక్టోబర్17(ప్రజా జ్యోతి):** సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ ఇవ్వాలని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి,నిరసన తెలియజేశారు, ఈ కార్యక్రమం సందర్భంగా సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, లు మాట్లాడుతూబీసీ రిజర్వేషన్లపై బిజెపి నాటకం ఆడుతుందని కేంద్రంలో అడ్డుకుంటూ రాష్ట్రంలో బందుకు మద్దతు అంటూ రెండు నాలికల ధోరణి ప్రదర్శిస్తుందని బిజెపివిమర్శించారు. ఈ ద్వంద వైఖరి బిజెపి మానుకొని కేంద్రంలో బిల్లును ఆమోదించి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్రంపై బీసీ జేఏసీ పోరాడితేనే 18న రాష్ట్ర బంద్ కు సిపిఎం మద్దతిస్తుందని సిపిఎం కూడా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ అఖిల పక్షం నిర్వహించి కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలని అన్నారు. బిజెపి ఒకవైపు కేంద్రంలో బీసీ రిజర్వేషన్స్ బిల్లులు, ఆర్డినెన్స్ లు అడ్డుకుంటూ ఇంకో వైపు రాష్ట్రంలో ఈనెల 18న బీసీ జేఏసీ రాష్ట్ర బందుకు బిజెపి మద్దతు ఇస్తామని ప్రకటించడం సిగ్గుచేటు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేసే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా పోరాడితేనే ఈనెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బందులో పాల్గొంటామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం తీరుకు నిరసనగా ఈరోజు ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు కోసం కులగరణ చేసింది. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు తో ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించి బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించింది.అయినా ఆరు నెలలైనా ఆమోదించలేదు. రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్ ఆమోదించి గవర్నర్ కు పంపిస్తే దాన్ని కూడా



కేంద్రానికి పంపారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో నెంబర్ 9 ని విడుదల చేసింది జీవో నెంబర్ 9 కి వ్యతిరేకంగా హైకోర్టుకు కొందరు వెళితే జీవో నెంబర్ 9 పై హైకోర్టు స్టే విధించింది.రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే ఆ పిటీషన్ను సుప్రీంకోర్టు తీరస్కరించింది. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంది.బీసీ రిజర్వేషన్స్ అమలు పూర్తి బాధ్యత , బీసీ రిజర్వేషన్స్ పై రాజ్యాంగం 9వ షెడ్యూల్లో పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం చేర్చితే ఏ సమస్య ఉండదు. బీసీలు అర్థం చేసుకోవాలి బిజెపి ఏ లా అడ్డుకుంటుందో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు మద్దతు అంటూనే అమలు చేయాల్సిన బాధ్యత అమలు చేయకుండా మేము మద్దతు అని బిజెపి అనడం . విడ్డూరంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, మోరంపూడి పాండురంగారావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావ్, రామలింగేశ్వర రావు, రైతు సంఘం నాయకులు రావుల రాజబాబు, మహిళా సంఘం నాయకులు చెరుకు రత్నకుమారి సిపిఎం పార్టీ టౌన్ నాయకులు మోరంపూడి వెంకట్రావు, రామకృష్ణ ,శివ వెంకటేశ్వరరావు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ చిన్నారుల దీపావళి సంబరాలు



**కల్లూరు అక్టోబర్17 (ప్రజాజ్యోతి):** దీపావళి పండుగ సందర్భంగా కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో కల్లూరు 5 అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో సంస్కృతి, సాంప్రదాయాలు పెద్దలను గౌరవించడం, వినయ, విధేయతలు తెలియజేసే విధంగా కార్యక్రమాల నిర్వహిస్తున్నామన్నారు. ఆటపాటలతో క్రమశిక్షణ కలిగిన విద్యా బోధన జరుగుతుందన్నారు. దీపావళి పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ చెడుపై మంచి సాధించిన విజయమన్నారు. చిన్న వయసు నుంచే పిల్లలకు మంచి చెడు తెలియజేయాలని అన్నారు. చిన్నతనం నుంచే సేవాభావం,స్నేహభావం కలిగే విధంగా శిక్షణ ఇవ్వాలన్నారు. పూర్వకాలంలో నరకాసురుడు అనే రాక్షసుడు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడంతో ప్రజలు శ్రీకృష్ణుడికి మొరపెట్టుకున్నారన్నారు. కృష్ణుడు సత్యభామతో కలిసి నరకాసురుని సంహరించారన్నారు.నరకాసురుని పీడ విరగడయినందుకు ప్రజలందరూ సంతోషంతో బాణ సంచా కాల్చి ఆనందోత్సవాలతో దీపావళి పండుగను జరుపుకున్నారని తెలిపారు. అనంతరం చిన్నారులతో క్రాకర్స్ కాల్చి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మావతి ఆయాలు, తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం



**ముదిగొండ అక్టోబర్17( ప్రజాజ్యోతి ):** ముదిగొండ.మండల కేంద్రంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పరచాలని కేంద్ర ప్రభుత్వాన్ని నిరసనగా ఛిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ముదిగొండ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు టిఎస్ కళ్యాణ్ వేల్పుల భద్రయ్య మండల నాయకులు కందుల భాస్కరరావు సిపిఎం పార్టీ ముదిగొండ.గ్రామ శాఖ కార్యదర్శి మెట్టెల సతీష్ ముదిగొండ సిపిఎం పార్టీ గ్రామ కట్టకూరు.ఉపేందర్. గ్రామ నాయకులు మరియు సంఘీభావంగా ఎమ్మార్పీఎస్ ముదిగొండ మండల నాయకుడు పాతశాల నాగేశ్వరరావు. భద్రం విహెచ్ పి ఎస్ మండల నాయకులు రమేష్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడిగా పుట్టొచ్చుగానీ.. పేదోడిగా చావొద్దు..



**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి:** ప్రతి వ్యక్తి పుట్టుకతోనే ధనవంతుడి జన్మించడనీ, పేదవాడిగా పుట్టినంత మాత్రన పేదవాడిగా తుడి జన్మించడనీ, పేదవాడిగా పుట్టినంత మాత్రన పేదవాడిగా చావొద్దని మన పుట్టుకను సార్థకతమయ్యేలా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు ఆదిరోహించాలని ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా. పాలపాటి క్రాంతికుమార్ అన్నారు. శుక్రవారం రూరల్ మండలం పొన్నేకల్లు గ్రామంలో 'పీరు నాయక్ చారిటబుల్ ట్రస్టు' సహకారంతో పొన్నేకల్లు గ్రామానికి చెందిన ప్రజనాయకుడు, సామాజికవేత్త పాలపాటి యేసు సంస్మరణార్థం ఆయన కుమారుడు కంటి వైద్యనిపుణులు డా. పాలపాటి క్రాంతికుమార్ కెన్యా దేశంలో వైద్య వృత్తి నిర్వహిస్తున్నాడు. వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి, దంత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్ లో దాదాపు వెయ్యి మందికి పైగా కంటి, దంత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ముందులు, కళ్లజోళ్లు అందజేశారు. ఈ సందర్భంగా కంటి వైద్యనిపుణులు డా. పాలపాటి క్రాంతికుమార్ మాట్లాడుతూ.. నాకు జన్మిచ్చిన గ్రామానికి సమాజ సేవ చేయాలనే ఆలోచనతోనే ఈ వైద్య శిభిరం నిర్వహించానని తెలిపారు. భవిష్యత్తులో కూడ మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజల వైద్యసహాయానికి సహకరిస్తానని ఆయన తెలిపారు. పీరునాయక్ ట్రస్ట్ నిర్వహకుడు వడ్తియా రవికుమార్ సహకారంతో ఈ వైద్య శిభిరం విజయవంతమైందన్నారు. ప్రతి పేద విద్యార్థి బాగా చదువుకోవాలని, సమాజానికి సేవ చేసే సేవకులుగా తయారవలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శేఖర్, కీర్తి, గ్రామస్థులు వెంపటి కోటయ్య, రమణ, వరగాని మోహన్రావు, గుర్రం మల్సూర్, పంచాయతీ కార్యదర్శి తిలక్, కోట వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది ఉన్నారు.

## ప్రజ్వల యువజన సంఘం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు





**ముదిగొండ అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)** మేరా యువభారత్ ఖమ్మం మరియు ప్రజ్వల యువజన సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల ఆదేశాల అకౌంటెంట్ ఆఫీసర్ కమర్తపు భానుచందర్ సహకారంతో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదిగొండ మండల తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ పాల్గొన్నారు. యువతీ యువకులు మూడు రకాల క్రీడా పోటీలు కబడ్డీ, షటిల్, రన్నింగ్, తగ్గ ఫర్ క్రీడా పోటీలో 160 మంది యువతి యువకులు పాల్గొనడం జరిగింది.యువతకు మరియు మానసిక ప్రశాంతత కోసం క్రీడా పోటీలు కూడా మంచి ఆరోగ్యం మరియు జ్ఞాపకశక్తి ఉంటుందని ప్రతిరోజు కొంత సమయం క్రీడా పోటీలకి ప్రాధాన్యం ఇవ్వాలని తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ తెలిపారు.అనంతరం గెలుపొందిన విజేతలకు ఏఎస్ఐ అబ్దుల్ కలీక్ ట్రోఫీలు , సర్టిఫికెట్స్ మెడల్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమల్ల పాపయ్య కానిస్టేబుల్ అంజయ్య, పి.టి యూనిస్ కళాశాల ప్రిన్సిపాల్ కే.గురవయ్య , ఎమ్.సతీష్ రెడ్డి డి. రమణ కళాశాల అధ్యాపకులు యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం ముట్టడి

- సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ మీద దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం
- దాడికి పాల్పడ్డ రాకేష్ కిషోర్ పై కేసు నమోదు చేయాలి
- బొడ్డు అనిల్ మాదిగ



**ముదిగొండ అక్టోబర్ 17( ప్రజా జ్యోతి):** ముదిగొండ మండలం తాసిల్దార్ కార్యాలయం ముందు సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ ముదిగొండ మండల అధ్యక్షులు బొడ్డు అనిల్ మరియు ఎంఎస్పి మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరరావు మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి ఇన్చార్జ్ కందికట్ల విజయ్, మాదిగ మరియు విహెచ్పిఎస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు భవాని చౌదరి, హాజరై మాట్లాడుతూ అక్టోబర్ 7న భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గబాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడ్డాడు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది. ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి రాజ్యాంగ మీద జరిగిన దాడిగానే ఉన్నది ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురిచేసింది దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దళితుడు అయినందువల్లే ఈ ఘటన జరిగింది అని దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని అందుకోసం సుప్రీంకోర్టులో అనుభవం కలిగిన ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జిలను దర్యాప్తు కోసం నియమించాలని ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయవ్యవస్థలో పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగినజరిగింది చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇందులో భాగంగా ఈ దాడికి నిరసనగా మండల వామపక్షాల నాయకులు పాల్గొని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, బిఆర్ఎస్ మండల నాయకులు బంక మల్లయ్య ,సిపిఎం నాయకులు కట్టకూరు ఉపేందర్, మట్టెల సతీష్,నాయకులు కళ్యాణ్, భద్రయ్య, ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి మండల ఇన్చార్జి లంజపల్లి భద్రం మాదిగ విహెచ్పిఎస్ రాంబాబు,నాయకులు రామకృష్ణ, బొడ్డు వెంకటేశ్వర్లు, పంది వీరబాబు, గోపాలరావు, రాంప్రసాద్, ఉపేందర్, నాగ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం మండల కమిటి ఎన్నిక



**వేంసూరు, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)న్యూస్:** ఏఐకెఎస్ అనుబంధ తెలంగాణ రైతు సంఘం వేంసూరు మండల కమిటిని శుక్రవారం శంభునిగూడెం గ్రామంలో జరిగిన మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్ష కార్యదర్శులుగా కొత్తా సత్యనారాయణ,అర్వపల్లి గోపాలరావు లను,ఉపాధ్యక్షులుగా ఎండి మందల వెంకటేశ్వరరావు,మోరంపూడి వెంకటేశ్వరరావు,దొడ్డా చక్రధర్ రెడ్డి,అర్వపల్లి మోహన్ రావు,వెంకటేశ్వరరావు, బేతిని చెన్నయ్య,రావుల కృష్ణారావు లు ఎన్నికయ్యారు.

## వికలాంగునికి ట్రై సైకిల్ పంపిణి చేసిన మేడేపల్లి సొసైటీ చైర్మన్

- ఖమ్మం జిల్లా రైతు సంక్షేమ నిధి కార్యదర్శి సామినేని వెంకటేశ్వర్రావు



**ముదిగొండ అక్టోబర్ 17( ప్రజా జ్యోతి ):** ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామం లో మండల కాంగ్రెస్ నాయకులు గుడిపూడి బుచ్చిరామయ్య నివాసం లో వెంకటాపురం గ్రామానికి చెందిన వికలాంగుడు పందుల రాములు కు ఖమ్మం జిల్లా రైతు సంక్షేమ నిధి ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ జిల్లా కార్యదర్శి సామినేని వెంకటేశ్వర్రావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు ట్రై సైకిల్ ను అందజేశారు. ఈ సందర్భంగా పందుల రాములు రైతు సంక్షేమ నిధి ట్రస్ట్ వారికీ ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు గుడిపూడి బుచ్చిరామయ్య గ్రామ శాఖ అధ్యక్షులు కందుల బాలచందర్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గంట వెంకట్రావు కిసాన్ సెల్ అధ్యక్షులు కందుల శంకరయ్య నాయకులు కట్ల సత్యనారాయణ కట్ల పుల్లయ్య కందుల బాబు పొన్నం రమేష్ మీగడ శ్రీను నాగేశ్వర్రావు రెంటాల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా ను అరికట్టేందుకు చర్యలు



**ముదిగొండ అక్టోబర్ 17(ప్రజా జ్యోతి )** సీఐ మురళి ఆదేశాలతో ముదిగొండ మండలం గంధసిరి మున్నేరు వద్ద జెసిపి సాయంతో గాడి తీయించిన పోలీస్ సిబ్బంది.అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు పోలీసులు చేపడుతున్న చర్యలు అధిగమించి అక్రమంగా ఇసుక రవాణా కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని అన్నారు. అక్రమ ఇసుక రవాణాలను సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఓ ప్రకటనలో తెలిపిన సీఐ మురళి.

## జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయాలి..




**కల్లూరు అక్టోబర్ 17 ప్రజా జ్యోతి:** కల్లూరు లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో జాప్యం వహిస్తున్నదని విమర్శించారు. అసెంబ్లీలో తీర్మానం చేసిన బిజెపి చేతిలో కీలుబొమ్మలా పనిచేసే గవర్నర్ తొక్కిపెట్టారని అన్నారు. కేంద్రం తీరును నిరసిస్తూ బందు చేయాలని పిలుపునిచ్చారు బీసీల బందుకు సిపిఎం పార్టీ పూర్తి మద్దతిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు మాదినేని రమేష్, మండల కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు తన్నీరు కృష్ణార్జున రావు, మండల కమిటీ సభ్యులు బట్టు నరసింహారావు, గంపల శ్రీనివాసరావు, సామినేని హనుమంతరావు, దిగుళ్ల బాబు, సామినేని వీరభద్రం,అల్లి రాజేష్,నాయుడు చందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్క భావితరాలకు ఊపిరిని అందిస్తాయి ఎంపీడీవో చంద్రశేఖర్..



**కల్లూరు అక్టోబర్ 17 ప్రజాజ్యోతి :** ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు కల్లూరు ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలం ప్రతి గ్రామం లో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి సంరక్షణ చర్యల్లో భాగంగా ప్రతి శుక్రవారం మొక్కల సంరక్షణ దినం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. నిరంతరం పంచాయతీ సిబ్బంది మరియు వాచర్స్ సహాయంతో నాటిన మొక్కల చుట్టూ పాదులు చేయడం పశువుల నుండి రక్షణగా మొక్కల చుట్టూ కంచ వేయడం నీరు పట్టడం చేస్తున్నారు.ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పరిరక్షణ చేపట్టాలని భవిష్యత్తు తరాలకు ప్రాణవాయువులు పోసుకునేందుకు మొక్కలు ఉపయోగపడతాయని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జై ఈ పుల్లారావు కల్లూరు మండల కేంద్రంలో గోకవరం నారాయణపురం ముగ్గు వెంకటాపురం గ్రామపంచాయతీలో సెక్రటరీలు భావన, నరసింహారావు, అంజయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది వాచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల బందుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు..

- కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం మాజీ అధ్యక్షులు రావుల గోపి గౌడ్..



**తల్లాడ, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, నేడు జరిగే రాష్ట్ర బంద్ కు పార్టీ తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం మాజీ మండల అధ్యక్షులు రావుల గోపి గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం తల్లాడలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు తమ పార్టీ కూడా తల్లాడ మండలంలో బందుకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో తీసుకున్న నిర్ణయాలు, హైకోర్టు స్టే, సుప్రీంకోర్టు తదితర అంశాలను కాంగ్రెస్ పార్టీ పరిశీలిస్తుందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధితో కృషి చేస్తున్నాయి అన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే ఉండాలని, రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావలసిన ఆవశ్యకత ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోదీ బీసీ రిజర్వేషన్లు ఆమోదం కు కృషి చేయాలని డిమాండ్ చేశారు. నేడు తల్లాడ మండలంలో జరిగే బీసీ బందుకు అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించి, రిజర్వేషన్ల సాధనకు అందరు పాలుపంచుకోవాలని గోపి గౌడ్ పిలుపునిచ్చారు.

## ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల షెడ్యూలును విడుదల చేసిన ఎన్నికల అధికారి పి.బి.శ్రీరాములు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల అధికారి పి బి శ్రీరాములు 2025–2028 సంవత్సరములకు జరగబోవు ఎన్నికల షెడ్యూల్ ను సాయంత్రం సమయంలో చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయ భవనం నందు విడుదల చేసినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిన్నికృష్ణ రావు ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, ఉపాధ్యక్షులు సోమ నరసింహారావు (జి.వై నరేష్), సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణయ్య పాల్గొన్నారు.

## పదోన్నతి పై వెళ్లిన జర్పుల మోతీలాల్ ని సన్మానించిన ఉపాధ్యాయులు

- హాజరైన మండల విద్యాశాఖ అధికారి,ఉపాధ్యాయులు



**పాలేరు ఆర్సీ అక్టోబర్ 17 ప్రజాజ్యోతి :** కూసుమంచి మండలం లోని నేలపట్ల ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పని చేసి, పదోన్నతి,బదిలీపై నేలకొండపల్లి మండలం సింగరెడ్డిపాలెం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం గా వెళ్లిన జర్పుల మోతీలాల్ కు పాఠశాల పక్షాన ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు ఉన్నం ఉపేంద్రమ్మ అధ్యక్షతన జరిగిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులు మండల విద్యాశాఖాధికారి బాణాల వెంకట రామాచారి, పిఆర్టియు మండలాధ్యక్షుడు శీలం అంజి అధ్యక్షుడు మాట్లాడుతూ పదోన్నతి పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడికి ఎంఈఓ తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుడి సేవలను కొనియాడుతూ, ఆయన కొత్త పదవిలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఉద్యోగ జీవితంలో బదిలీ సహజమని, పదోన్నతి, బదిలీపై వెళ్ళిన మోతీలాల్ పాఠశాలకు ఎనలేని సేవలు చేసారని,మంచి ఫలితాలు తీసుకవచ్చారని అందరు గర్వించే మంచి దేశభక్తి, జాతీయ భావాలు కలిగిన విద్యార్థులను తయారు చేసారని అన్నారు. ఉత్తేజం నిర్వహణలో సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ప్రత్యేకమైన పాత్ర పోషించారని అన్నారు. అనంతరం పదోన్నతి పై వెళ్లిన జర్పుల మోతిలాల్ విద్యార్థినీ విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బాణాల వెంకట రామాచారి,జీళ్ళచెర్వు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మ శ్రీనివాసరావు, నేలపట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉన్నం ఉపేంద్రమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మిరాకిల్ మైండ్స్ పాఠశాల విద్యార్థుల విజ్ఞాన యాత్ర

**సత్తుపల్లి అక్టోబర్17(ప్రజా జ్యోతి):** పట్టణంలోని మిరాకిల్ మైండ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ప్రాథమికంగా విద్యను ప్రారంభించిన (యూ.కే.జీ) విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం క్షేత్ర పరిశీలన ఏర్పాటు చేశారు.అధ్యాపక బృందం చిన్నారి విద్యార్థులను ప్రభుత్వ కార్యాలయాలు పోలీస్ స్టేషన్, ఫైర్ స్టేషన్, పోస్ట్ ఆఫీస్, మున్సిపల్ కార్యాలయం సందర్శింజేసి అధికారుల విధులను వివరించారు. విద్యతోపాటు భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలకు ఏ అధికారిని సంప్రదించాలి అనే విషయంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రత్నాకర్ మాట్లాడుతూ మీరాకిల్ మైండ్స్ విద్యార్థులను విద్యతోపాటు అన్ని రంగాల్లో ప్రథమలుగా చేయడమే ఉద్దేశంగా పెట్టుకున్నామని,దానిని సాధించడానికి అధ్యాపక బృందంతో కలిసి శ్రమిస్తు న్నట్లు తెలిపారు. కొన్ని కొన్ని విషయాలు ప్రాక్టికల్గా తెలిపినా, చూపించిన విద్యార్థుల మైండ్ లో ఫిక్స్ గా ఉంటాయని, విహార యాత్రలు చేపించడం వలన విద్యార్థులు స్వేచ్ఛగా, ప్రతి విషయంపై అవగాహన పెంచుకుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



## అంబేద్కర్ కు వినతి పత్రం అందించిన సిపిఎం నాయకులు..



**తల్లాడ, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు విషయంలో శాసనసభలో ఏకగ్రీవ బిల్లును రూపొందించి కేంద్రానికి పంపించిన ఆరు నెలలైనా కానీ రాష్ట్రపతి నుంచి ఎలాంటి ఉత్తర్వు రాలేదని, దీనిపై హైకోర్టు సుప్రీంకోర్టులలో ఎలాంటి తీర్పు రాకపోవడంలో బీసీలలో గందరగోళ పరిస్థితి నెలకొంది అని, దీనిపై కేంద్ర ప్రభుత్వం మండివైఖరి నీ వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కు మెమొరండం అందించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపికి 8 మంది ఎంపీలు ఇద్దరు మంత్రులు 8 మంది ఎమ్మెల్యేలు ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని కానీ వారి వల్ల తెలంగాణ రాష్ట్రానికి బీసీలకు ఎటువంటి న్యాయం జరగటం లేదని వారు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి బీసీ రిజర్వేషన్లు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇక్కడ బిజెపి బీసీలకు మద్దతుగా అని చెబుతూ కేంద్రంలో మాత్రం బీసీ బిల్లును అడ్డుకుంటుందని అన్నారు. నేడు జరిగే తెలంగాణ బీసీ సంఘాల బంద్ కు సిపిఎం పార్టీ తల్లాడ మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ నాయకులు నల్లమోతు మోహన్ రావు, పులి కృష్ణయ్య, కళ్యాణ కృష్ణయ్య రాజు, బోయిన సైదులు, చల్ల నాగేశ్వరావు, సత్తెనపల్లి నరేష్ షేక్ మస్తాన్, గుంటుపల్లి వెంకటయ్య, నన్నేసాహెబ్ పులి వెంకట నరసయ్య, మూల కృష్ణయ్య, సిపిఐ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం..

- ఎల్వి ప్రసాద్ వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ పెద్దలు..



**తల్లాడ, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో శుక్రవారం ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ నవభారత్ ఐ సెంటర్ వారి సౌజన్యంతో తల్లాడ విజన్ టెక్నీషియన్ వినోద ఆధ్వర్యంలో గ్రామస్థుల సహకారంతో ఉచిత కంటి పరీక్ష శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజల నుండి 150 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా, 100 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు అందించారు. ఈ శిబిరంలో సేవలందించిన ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ బృంద సభ్యులు: అడ్మినిస్ట్రేటర్ శ్రీ దేవి చందర్రావు విజన్ సెంటర్ కోఆర్డినేటర్ శ్రీ సాయి తేజ విజన్ టెక్నీషియన్ శ్రీమతి రాయపాటి వినోద, శ్రీమతి స్నేహ చైతన్య విజయ లక్ష్మి , ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీమతి జ్యోతి సారిక గ్రామస్థులకు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆపతి వెంకట రామారావు, దొడ్డ శ్రీనివాసరావు, ఎల్లంకి వెంకటేశ్వర్లు, చింతల నరేష్, గాదె కృష్ణారావు, పెరిక కిరణ్,తమ్మిశెట్టి కృష్ణ, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, తంబళ్ల రమేష్, పంచాయతీ సిబ్బంది, గ్రామ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయండి

- **పిసిసి మెంబర్, నగర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావిద్**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కొరకు జన గణన నిర్వహించి బీసీల అభ్యున్నతికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సామాజిక.ఆర్థిక.విద్య.ఉపాధి.రాజకీయం బీసీలు చైతన్యవంతం కావాలని అన్ని రంగాల్లో రాణించాలని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట కు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లు క్యాబినెట్లో ఆమోదం పొందింది.కానీ కేంద్ర లో బీజేపీ ప్రభుత్వం బీసీల పట్ల చిత్తశుద్ధి లేక వారి అభ్యున్నతికి అడ్డుపడుతుంది కావున సోదర సోదరీమణులారా నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బిల్లు 42% రిజర్వేషన్ కేంద్రంలో ఆమోదం పొందాలని బంద్ కు పిలుపునివ్వడం జరిగింది కావున అందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరు.

## ఆరోగ్యశ్రీ డీఈఓ లు సంఘ అధ్యక్షులు ఏకగ్రీవం



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక ఖమ్మం జిల్లా మాల వారియర్స్ మాలమానాడు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రుల ఆరోగ్యశ్రీ డీ ఇ ఓ లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కల్లేపల్లి వినయ భాస్కర్ కి దృశ్యాలువతో ఘనంగా సత్కారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల మానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకోబ్ ప్రతాప్ జిల్లా అధ్యక్షుడు కొర్లపాటి చిరంజీవి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి కరాటి వేణు నగర అధ్యక్షుడు తలారి రాధాకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య జిల్లా ప్రచార కార్యదర్శి పాగా యోనా జెట్టి నవీన్ బాబు ఊళ్ళోజు రమేష్ బాబు మేకల రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీసి రాష్ట్ర బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

- **ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి**



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి:** బీసీ రిజర్వేషన్ల సాధన, వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన బీసీ జేఏసీ బంద్ ఫర్ జస్టిస్ పేరుతో ఈరోజు తలపెట్టిన రాష్ట్ర బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది ఈ బంద్ లో ప్రత్యక్షంగా పాల్గొంటామని ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలియజేశారు ఆయన మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధన తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమముగా ముందుకు సాగాలన్నారు బిసి బిల్లులను ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరిమితిలోగా ఆమోదం లభించకపోతే నోటిపై చేయవచ్చునని తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు రాష్ట్రం నుండి ప్రాతినిత్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు, మంత్రులు కేంద్రపై ఒత్తిడి తేవటాని ఎలాంటి ప్రయత్నం చేయలేదని అన్నారు కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండటం వల్లనే రిజర్వేషన్ అమలు కాని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో కేంద్రంలో బిజెపిని భూస్థాపితం చేయాలన్నారు.

## రైతులను రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం .. ఎమ్మెల్యే రాగమయి.



**సత్తుపల్లి అక్టోబర్17(ప్రజాజ్యోతి):** రైతును రాజు చేయటమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం అశ్వారావుపేట నియోజకవర్గం నారావారిగూడెంలో ఆయిల్ ఫామ్ రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా రైతులతో ఆమె మాట్లాడుతూ రైతులను కోటీశ్వరులుగా చేయాలని వారు మంచిగా ఉంటేనే,దేశ ఆర్థిక స్థితి గతులు స్థిరంగా ఉంటాయని, ప్రతి రైతు తమ భూములలో ఆయిల్ ఫామ్ సాగు చేయాలని, మంచి రేటు ప్రభుత్వం అందిస్తున్నదని, దీనివలన శాశ్వత లాభం వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని,రైతులకు వివరించారు. ఆయిల్ ఫామ్ పంట ఎలా పెంచాలి రైతులకు వివరించారు. రైతులు వద్దకే అధికారులు వచ్చి మీకు వివరిస్తున్నారు అంటే మీరు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతోటే మీకు అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ,రైతులు ఉన్నారు.

## సరియైన పోషణతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం ..

- **పోషణ మాస అవగాహన కార్యక్రమంలో సిడిపిఓ కవిత**

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 17, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పోషణ మాస కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహార అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ కవిత హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మంచి పోషక విలువలు కలిగినటువంటి పౌష్టికాహారం తీసుకోవాలని ఆమె సూచించారు. రోజువారీగా ఐరన్ టాబ్లెట్లు పాలు, ఆకుకూరలు, కూరగాయలు కూడినటువంటి ఆహారాన్ని ప్రతిరోజు క్రమం తప్పకుండా తీసుకోవాలని, అలాగే అంగన్వాడీ సెంటర్ లోఇచ్చే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. బాలింతలు పిల్లలకు ఇచ్చే పాలు డబ్బాపాలకంటే తల్లిపాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే శిశువులు మరింత ఆరోగ్యంగా పరిపుష్టిగా పెరుగుతారని, తల్లి ఆరోగ్యంగా ఉంటేనే శిశువు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. బాలింతలు పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆమె చెప్పారు. సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వసుంధర మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామం, మంచి ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే గర్భిణీ మహిళలు ప్రతి నెల ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చెకప్ లు చేయించుకోవాలని నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చిన్నపిల్లలకు శిశువులకు ఇచ్చే పాలు, పోషకాహార పదార్థాల వాడకంపై తల్లులకు అవగాహన కల్పించారు. ప్రదర్శనలో భాగంగా పోషక విలువలు కలిగినటువంటి ఆహార పదార్థాలు, కూరగాయలు, పండ్లు తదితర న్యూట్రిషన్ పదార్థాలతో స్టాల్స్ ఏర్పాటు చేశారు. గర్భిణీ స్త్రీలకు పూలు పండ్లు చీరలు పెట్టి శ్రీమంతాలు నిర్వహించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎం కవిత, డాక్టర్లు వసుంధర, నిరోష, హెచ్ ఓ వినయ్ కుమార్, సూపర్వైజర్లు లక్ష్మి, టీ సావిత్రి, ఎం సావిత్రి, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ బి.సుక్య, గ్రామ కార్యదర్శి నర్మదా రెడ్డి, అంగన్వాడి టీచర్లు కే సునీత, ఉపేంద్ర, పద్మ, మలుసూరమ్మ, గీత, కమటం పద్మ, ఆశ , నిర్మల, జయమ్మ, విజయరాణి, ఆశా, వర్కర్లు, గ్రామ మహిళలు, గర్భిణీ స్త్రీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నేడు బీసీల రాష్ట్ర బందును విజయవంతం చేయాలి..

- **ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు మేడి పవన్ దేవాన్ను..**



**తల్లాడ, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్):** బీసీలకు 42% రిజర్వేషన్ లకై 18న జరిగే బంద్ కు మద్దతుగా బంద్ ను విజవంతం చెయ్యాలని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ నుంచి ఎన్సిసి గేట్ వరకు బైక్ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు మేడి పవన్ దేవాన్ను మాట్లాడుతూ 42% రిజర్వేషన్లు అమలు కోసం కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచాలని ఉస్మానియా విద్యార్థి రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న పాలకులు ప్రతిపక్షాలు, స్వంత స్వార్ధ ఓట్ల రాజకీయ ఎజెండాలు లేకుండా పారదర్శకంగా చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. 42% బీసీ రిజర్వేషన్ల కోర్ట్ ల ద్వారా ఎలాంటి ప్రయోజనాలు లేవని, కోర్టులు రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాదు, బీసీల 42% రిజర్వేషన్లు శాశ్వత పరిష్కారం షెడ్యూల్ 9 లో చేర్చి పార్లమెంట్ లో రాజ్యంగా సవరణ చేసే అంతా వరకు కేంద్రం మెడలు వంచి దేశ వ్యాప్తంగా ఓబీసీ వర్గాల ప్రజల కోసం మరో తెలంగాణ ఉద్యమం తరహాలో ఉద్యమాల పోరాటాల కేంద్రంగా ఓయూ నిలువాలని ఓయూ వేదికగా ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి సంఘాలు పూర్తి మద్దతునిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ నేతలు పాల్గొన్నారు.

## భీమవరంలో లో ఓట్ చోరీ పై సంతకాల సేకరణ ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యరమల పూర్ణచంద్రారెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలో గల భీమవరం గ్రామపంచాయతీలో రాహుల్ గాంధీ గారు ఇచ్చిన పిలుపుమేరకు నరేంద్ర మోడీ ప్రభుత్వం మరియు ఎలక్షన్ కమిషన్ల ఆధ్వర్యంలో ఓట్ల చోరీ జరుగుతున్న అంశం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఏఐసిసి మరియు పిసిసి ఆదేశాల మేరకు స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి సూచన మేరకు భీమవరం గ్రామంలో ప్రజల నుండి సంతకాల సేకరణను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యరమల పూర్ణచంద్ర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కూడా దొంగ ఓట్లను చేర్చి గెలుపు కోసం బిజెపి ప్రయత్నిస్తుందని ప్రజలు జాగ్రత్తగా గమనించి తమ ఓట్లు ఉన్నాయో లేవో చూసుకొని అపరిచితులు,సంబంధం లేని వ్యక్తులు నమోదు చేయించుకునే ఓట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు యర్రమల శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు కృష్ణారావు మాజీ వైస్ సర్పంచ్ అనుమోలు కృష్ణారావు గ్రామ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు జానీ గుర్రాల శ్రీనివాస్ రెడ్డి పగిడిపల్లి, నాగులు , శీలం నాగిరెడ్డి వెన్నపూస సుధాకర్ రెడ్డి శీలం శ్రీనివాస్ రెడ్డి శీలం చిన్న సంజీవరెడ్డి చిలుకూరి రాజేష్ పరిపూర్ణ చారి , జంగా ప్రతాపరెడ్డి , షేక్ గఫూర్ తదితరులు పాల్గొన్నారు